||పల్లవి|| ఏమని చెప్పఁగవచ్చు నీతని ప్రతాపము
భూమిలో నారదాదులు పొగడే రీతనిని

||చ1|| పిడుగులు రాలఁజొచ్చె పెనుఁగంభము వగిలే
వెడలె నందులోల వీరసింహము
కడుపుచించి పేగులు గక్కన జంద్యాలువేసె
పడె హిరణ్యదైత్యుఁడు పగదీరె నదివో

||చ2|| ఘోర చక్రము గెరలె కోలువెల్ల బెదరెను
ఆరభటి గావించె నాదిసింహము
ధీరుఁడై నెత్తురు నలుదిక్కులకు వెదచల్లె
పారిరి రాకాసులెల్ల పగదీరె నదివో

||చ3|| సురలు జయవెట్టిరి శుభములు భువి నిండె
తిరమాయ శ్రీవేంకటదేవ సింహము
గరిమఁ బ్రహ్లాదునిఁ గాచె దాసుల రక్షించె
పరసేనలు సమసె పగదీరెనిదివో